చం. శమ, దమ, సత్య, శౌచ గుణ • సంగతుఁడైన మనీషి తిండియే
యమరక క్రింద మీద బడు • నాత్మను నిన్ను జపించుచుండినన్,
నిముసమునైన నిన్ దలప • నేరని పాపి యఖండభోగి యగా
గ్రమముగ నింతవెల్గినయి • కాలము నేలెదవా ? జగత్ప్రభూ !

చం. మత మని హూణుపేరు లిడి • మాకును మాకు విరోధకల్పనన్
మతి జెడగొట్టి దేనికిసి • మంచియుఁ జెడ్డయుఁ జెప్పకుండ నీ
వతిచతురుండ నై తిసని • యాత్మను పొంగెదవేమొ కాని, మా
మతి కిది పిచ్చిచేష్టయని • మానక తోచునయా ! జగత్ప్రభూ !

చం. కనబడు నీప్రపంచకము • కల్పన, మాయ, యటంచు గొందఱున్
గనబడకుండు నీవె సరి • గా కన సత్యమటంచు గొందఱున్
దినదిన మిట్లు కొట్టుకొన • దేనికి నుత్తర మీయకుండ దా
గిన నిను హాస్యబుద్ధి వని • కేవల మెంచవలెన్ జగత్ప్రభూ !

(సశేషము)

జటావల్లభుల వెంకటేశ్వరులు.

---

# మావూళ్లో హడావిళ్లు.

ఆరోజురాత్రి సుమారు యెనిమిదిన్నర గంటలవుతుంది. అరుగుమీద చాపేసుక్కూర్చున్నాం నేనూ మాశివిగాడున్నూ సాపాటయి. యేమూలచూచినా జనమే! యిసికేసే రాలకుండా గుంపులు గుంపులు తోశాతోశాలు. అందులో ఆడంగులెక్కువ! వారిని తోసుకొని రాసుకొనికొందరుపట్టుచొక్కాలువారు సేలంజరీ ఖండువాలువారు, సైకిలుకట్టు గ్లాస్కో అఘరాలవారు కొందరు, అసలు బెంగాలు క్రాపులవారూ, అడ్డంతిరిగిని పంజాబు క్రాపులవారు కొందరు. యేదో కొంపమునిగిపోయి పనిపాడయిపోతూన్నట్టు విసురుగ పోతున్నారు. "సికింఫ్రండా రణవా, ఆడతో బుట్టున పుట్టలేదబ్రా" అంది ఓపకుచు తలవెంట్రికల వెధవావిడ అస్తమానం విడిపోయే జారుముడి విసుగులేకుండా చేతులుపైకెత్తి పొళ్ళవుంగరాలవేళ్లతో ముడి వేసుకుంటూ. "యెవరిమీద ఆకోపం అంత ఘోషావాళ్ళు బండెక్కిరావలసింది. సమూహంలో యెవరిచెయ్యి తగిలినా తగులుతుంది. సందట్లో సడాబిడి!" అన్నాడొక పడుచుకాలేజీ స్టూడెంటు సిల్కుషర్టు చెయ్యి అటూయిటూ ఆడిస్తూ పంజాబు క్రాఫు పరిక్కకుతిరుగుతుంటే, సెంటుతలనూనె గుమ్గుమ్ లాడిపోతూంటే. ఓమూల వెధవముండలపటాలం. యూనిఫారం తైటుముసుగులతో! వాళ్లందఱినీ చూసేటప్పటికి వెర్రెక్కింది మావాడికి. "యేంటోయీ, అడావిడి" అన్నాడు అవెళ్లేవాళ్ళలో ఓక్రాపుకుహెడ్డుకపిల్చి. "శ్రీరామసప్తాహం గొప్ప

311

దాసుగారు చేస్తూన్నారంట. గోపాలస్వామి గుళ్ళో అక్కడికండి. అన్నాడు. మనమూ వెళ్దాములే అన్నాడు మావాడు.

తిన్నగా బయలుదేరి వెళ్ళేం చూడ్డానికి సప్తాహ. గుళ్ళో మండపంమీద సింహాసనం. దానిమీద శ్రీరామపట్టాభిషేకంబొమ్మ. చుట్టూ భక్తులు భజన. మధ్యగా ఓ యెర్రటి సన్నపాటి ఆయన తెయ్యమని ఆడుతున్నాడు. మెళ్లో తులసిపూసలు. కాళ్ళకు గజ్జెలు చేతుల్లో తాళా లు. పట్టుబట్టలు ధరించి. అంతట హరేరామ అంటూ విరుచుకుపడ్డాడు వెనక్కి దాసుగారు. ఘానేడురా స్వామి! వూనేమరా! అన్న కేకలు తో గొల్లుమన్నారు జనం. చన్నీళ్ళు మొహాన్ని కొట్టేరు! ముక్కూ చెవులూ మూసేశారు? వీశెలకొద్దీ హారతికర్పూరం హారతిచ్చేశారు. ఎక్కడచూచిన ధూపాలే! అపరాధులం అన్నారు! నీదాసులం బాబూ, నీశెలవుప్రకారం నడుచుకుంటామన్నారు! అప్పుడు శ్రీరామచంద్ర మూర్తివారు యేమని శెలవిచ్చేరంటే యీదాసు నాఅంతరంగభక్తుడు. ఇతను కోరినవన్నీ మీరు యియ్యవలసింది. అట్లాయిచ్చేవారికి నేను మేలు చేస్తాను.'' కొంతసేపటికి దాసుగారికి తెలివొచ్చింది.

దాసుగారికి కొందరు పంచెలుచాపులు, కొందరు వరహాలు చదివించేరు. భక్తురాండ్రల్లో ఒహాఆవిడకు ఆవేశం యెక్కింది. పిల్లమెళ్లో హారం యిచ్చేసింది. ఓ వెధవావిడ సప్తాహానికి సరిపడ్డ బియ్యం యిచ్చేసింది. బొజ్జయ్యశెట్టి పై ఖర్చు, సరిపడ్డనెయ్యి తనవంతన్నాడు. ఇదంతా మావాడు చూశాడు! దాసుగారికి సప్తాహంఖర్చు పోను అరునెల్లగ్రాసం దిగుల్తుందని estimate వేసేశాడు!

అక్కడనుంచి యివతలగా వచ్చేం. అక్కడ లేటుసువాసినీల మీటింగు.

ఒహాఆవిడ—అచ్చెప్పకూతురు అస్తమానం మొగుణ్ని వదిలి వుండదుమ. ఈచిత్రం విన్నావా? గదిలోనుంచి పగలేనా యివతలికి రాష! కార్యం అ యిఅంతాపోగుజేసి రెండునెల్లయినా అవలేదూ!

రెండో:—అవుంట, సోదెప్పత్తా.

మూడో:— మాకాలంలో పదేళ్ళయినా మొగుడికి కనిపించేవాళ్ళమా! అనిచెప్పి పిల్లలు తక్కువా? యీకాలంలో సిగ్గులేవన్మా.

యిందేంటోయి గోల! అక్కడ దాసుగారి గోల! యిక్కడ వెధవ్వారిగోల! పదరా! గుడి చుట్టూ ప్రదక్షిణంచేద్దాం. యింకోమూలకెళ్ళేము. అక్కడో ముసిలివెధవావిడ తనపసుపు కూతురుకోసం తెగవెతుక్కుంటోంది! యెదురు పడ్డవాళ్ళందరిని ఆపిఅడుగుతోంది. అడ్డంకొట్టింది మమ్మల్నీని. పచ్చకోక కొండేశిఖ ముఖమ్మీద మచ్చ పద్దెనిమిదేళ్ళ యెర్రపిల్ల కనిపించిందా మీకు బాబూ అని అడిగింది. మాకు తెలీదు అన్నాడు మావాడు. యెక్కడచూసినా యిదేంటోయి యేదోగోల. (Piece of mind) లేదంటూ గుడికి ప్రదక్షిణంగా వెళ్లేం.

గుడికి వెనకవైపు మారుమూలగావున్నాయి పాడుపడిపోయిన చీకటికొట్లు తలుపులులేకుండా. పొగలేనా వెలుతురుండదు వాటిలో. వాటిలోకి వెళ్ళరు యెవళ్లూ. వాటిదగ్గరనుంచి వెడుతున్నాము. మనుష్యుల అలుకిడయింది. యేంచెప్మా! దెయ్యాలేమో అన్నాడు మావాడు. సమయానికి బేటరీలైటుంది వాడిజేబులో. కొట్లదగ్గరగా వెళ్లి లైటేశాము. చూద్దుమా! ఓపురుషుడూ స్త్రీ. పూజారిగారి తమ్ముడూ పచ్చకోక కొండె

శిఖ ముఖమ్మీద మచ్చ పద్దెన్మిదేళ్ళ వెర్రిపడుచుసిల్లా! యిద్దరూ చల్లగా జారిపోయేరు మమ్మల్నినూసి! ఆపాట్ను మాంవాడు మొదలెట్టేడు లెక్చరు. పేరు దేముడు కార్యం. జరిగేవి భంజాలపుకార్యాలూ! రావడం దేముడు భక్తికని చెప్పుకోవడం సంసారపుకబుర్లు! దాసుగారిదో అడావిడి? వైధవాళ్లదో అడావిడి! చీకటికొట్లో యింకో అడావిడి! అన్నమో రామచంద్రా అని అల్లాడుతూ రోజులతరబడి అన్నం కొఱహా మెరుగక బడుగులై పడియున్న వారలెందరో యున్నారు! వట్టిడన్నంమీద దృష్టిపెట్టుకొని నిండుప్రాణాలు వదలువారలెందరో యున్నారు! ఓపైసా బాబూ అని ఓముష్టివాడొస్తే యేదోతప్పుచేసినవాడిలాగ కొట్టినంతపనిచేసి మరీబడలీ వారలెందరో యున్నారు. దేముడుపేరుజెప్పి పొట్టపోసుకొనుటకు చేయువారి ఆడంబరములకు మోసపోయి వందలికి వందలు వేలకివేలు పాడుచేస్తూన్నారు. మనదేశంలో యెంత అవివేకుం ప్రజలు! అంటూ గుడివదలి మాయింటికొచ్చేదాకా లెక్చరుకొడుతూనే వున్నాడు—

ముళ్లపూడి వెంకట సుబ్రహ్మణ్యం.

---

# సంగీతమా–సాంగత్యమా?

రామారావుకు సుమారు 30 సంవత్సరములు ఉంటాయి. పల్లెటూరువాస్తవ్యుడు. మూడవ ఫారమువరకు వెలిగించాడు. కొద్దిచదువైనను మంచి తెలివైనవాడు. హరికథలు చెప్పుట, సంగీతముచెప్పుట నేర్చుకొని ఆచుట్టుప్రక్కగ్రామాదులలో హరికథలుచెప్పి హరిదాసు అను బిరుదువహించాడు. ఈతడు పొట్టిగా ఉంటాడు. గుండ్రని మొఖము. గిరజాలుతిరిగినజుట్టు, కుదుమట్టమైనమనిషి. హరికథ చెప్పునప్పుడు వంగపండుచాయ తావుతావంచె ధరించి, నొసట నామమునుబెట్టి చేతికి రిష్టువాచీని కట్టుకొని సభయందు నిల్చునపుడు సభికులకు ఆకర్షణీయుముగా కనబడుతాడు. పల్లెటూరు అవడంచేత ఆచుట్టుప్రక్కగ్రామాదులు తిరిగి సంగీతము చెప్పుటకు కొన్నిపైవేట్లు సంపాదించాడు. ఈయన హరిదాసు అవడంచేత మంచియుక్తి యుక్తముగాను, వినుటకు మంచి యింపుగాను మాట్లాడేవాడు అందులో అందమైనమనిషి. అవుటచేత చాలా మంది స్త్రీలు ఆయనదగ్గర శిష్యురాండ్రుగా చేరారు............

ఇట్లు కొంతకాలము గడిచినతరువాత సుసీల అనేటటువంటి ఆమె శిష్యురాలిగా చేరినది. ఈమెకు సుమారు యిరువది సంవత్సరములు ఉంటాయి. చామనఛాయరంగు కోలనిమొఖము నొక్కునొక్కులజుట్టు పిరుదులవరకు వ్రేలాడేజడ, చెవులకు లోలకులు యిట్టిసోయగములతో ఒప్పాచున్న వనిత శిష్యురాలిగా చేరినప్పుడు అట్టిసోయగములతో ఒప్పుచున్న పురుషుడు సంగీతము చెప్పుటకు లోటేమిటి?.........

ఇట్లు కొంతకాలము గడచినపిమ్మట ఆవిడగారి సంగీతము వెనుకపట్టి, హాస్యప్రసంగాలు, వినోదములలోకి దిగింది. ఈసంగతి ఆమెయొక్క భర్తగ్రహించి గురువుగారికి స్వస్తిచెప్పాడు. గురువుగారిని మానిపించినప్పటికి సుసీల వీలునుబట్టి ప్రతిదినము ఒకటి, రెండుసార్లు కలుసుకొనేది. ఇట్లు కొంతకాలము గడచినతరువాత సుసీల